


# ఏయూ లుక్స్
తెలుగు వార పత్రిక
ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A++' Grade
ISO 9001:2015 Certified
aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com
ఫోన్ : 0891-2844000
JUNE 23 - , 2024

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor & Publisher : Prof. M. James Stephen
సంపుటి : 3 | సంచిక : 124 | పేజీలు : 11


## ఆంధ్ర యూనివర్సిటీ
# 3D వ్యూ ఆవిష్కరించిన వీసీ


**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్ర యూనివర్సిటీ త్రీడి వ్యూ ను వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఇటీవల ఆవిష్కరించారు. గత ఐదేళ్ల పాలనలో విశ్వవిద్యాలయాన్ని సాంకేతికతలో కొత్త పుంతలు తొక్కించిన ఆచార్య ప్రసాదరెడ్డి త్రీడీ వ్యూ టెక్నాలజీని సైతం విశ్వవిద్యాలయానికి పరిచయం చేశారు. దీనికి సంబంధించిన డేటా వెర్షన్ ఆంధ్ర విశ్వవిద్యాలయం వెబ్సైట్ ద్వారా ఇటీవల అందుబాటులోకి తెచ్చారు. ఈ త్రీడీ డైమెన్షనల్ వర్చువల్ వ్యూ ను వినియోగించుకోవడం ద్వారా ప్రతి వ్యక్తి నేరుగా విశ్వవిద్యాలయంలో సందర్శించిన అనుభూతిని పొందవచ్చు. విదేశాల్లో ఉన్నవారు సైతం వెబ్ సైట్ ద్వారా ఈ త్రీడి డైమెన్షనల్ వర్చువల్ వ్యూ వినియోగించుకొని విశ్వవిద్యాలయంలోని ప్రతిచోట సంచరించవచ్చు. వర్సిటీలోని ఏ విభాగంలోనైనా, ఏ పరిపాలన భవనంలోనైనా, ఏ కార్యాలయంలోనైనా సందర్శించవచ్చు.



విశ్వవిద్యాలయం మొత్తాన్ని సౌత్, నార్త్ క్యాంపస్‌లుగా విభజించి 360 డిగ్రీ కోణంలో చిత్రీకరించి త్రీడీ వెర్షన్‌లో అందుబాటులోకి తెచ్చారు. ఆమెరికా, యూకే వంటి అడ్వాన్స్‌డ్ కంట్రీస్ వినియోగిస్తున్న అరుదైన ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఇటీవల ఆవిష్కరించారు. విశిష్టత కలిగిన ఈ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తొలిసారి అందుబాటులోకి తెచ్చిన వర్సిటీగా ఆంధ్ర విశ్వవిద్యాలయం చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ ఐదేళ్లలో వర్సిటీ సాధించిన పలు రికార్డులు

# చెరగని జ్ఞాపకాలతో..




ఆంధ్ర విశ్వవిద్యాలయం గత ఐదేళ్లలో అనేక అద్భుత రికార్డులను నెలకొల్పింది. నాక్ 4 పాయింట్స్ స్కేల్లో 3.74 సీజీపీఏ సాధించి ఏ ప్లస్ ప్లస్ ర్యాంకుతో జాతీయ స్థాయిలో రికార్డు సృష్టించింది. దేశంలోనే అత్యుత్తమ ర్యాంకు సాధించిన టాప్ 3 వర్సిటీల్లో నిలిచి సత్తాచాటింది. నవంబర్ 2030 వరకు ఈ స్కోర్‌లో కొనసాగడంతో పాటు విదేశాలలో సైతం కార్యకలాపాలు నిర్వహణకు అర్హత పొంది అరుదైన ఖ్యాతి సొంతం చేసుకుంది. దీంతో పాటు వర్సిటీలో అద్భుతమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, ఆ-హబ్ ద్వారా 151 స్టార్టప్ కంపనీలు నిర్వహణతో ఎంహెచ్‌ఆర్‌డీ ఫోర్త్ స్టార్ ర్యాంకింగ్, ఐఐఎం వైజాగ్ ఎంఓయూతో స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (ఏయూసిబ్) ఏర్పాటు, అక్రమణలో ఉన్న రూ.300 కోట్లు విలువ చేసే 2.6 ఏకరాల వర్సిటీ భూమి స్వాదీనం, ప్రఖ్యాత గ్రీన్ వర్సిటీ అవార్డు, ఐపీ ఎక్సలెన్స్ అవార్డ్.. ఇలా ఎన్నో ఘనతలు సాధించింది. ఇటీవల పదవీ రాజీనామా లేఖను గవర్నర్‌కు పంపించిన అనంతరం వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద్ రెడ్డి ఆయా రికార్డులు సాధించిన సందర్భాలను గుర్తు చేసుకుంటూ చెరగని ఆ జ్ఞాపకాల ఎదుట ఆచార్య జేమ్స్ స్టీఫెన్‌తో కలిసి ఇలా ఫోటో దిగారు. ఆయన చేసిన అభివృద్ధి పనులను గవర్నర్‌గారికి లిఖితపూర్వకంగా ఇ-మెయిల్ ద్వారా పంపించారు.

- ఏయూ న్యూస్, జూన్

## ఆచార్య కిషోర్‌బాబుకు
# రిజిస్ట్రార్‌గా బాధ్యతలు



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం అకడమిక్ వ్యవహారాల డీన్ ఆచార్య ఎన్.కిషోర్‌బాబు ఏయూ రిజిస్ట్రార్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. వర్సిటీ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో ఆయనకు ఈ మేరకు ఇటీవల ఉత్తర్వులు అందజేశారు. ఈ మేరకు ఉత్తర్వులు అందుకున్న అనంతరం ఆచార్య ఎన్.కిషోర్ బాబు రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ఏయూ ఉన్నతాధికారులు, పరిపాలన అధికారులు, ఆచార్యులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## న్యాయ కళాశాల ప్రిన్సిపాల్‌గా
# ఆచార్య సీతామాణిక్యం




**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం న్యాయ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య కె.సీతామాణిక్యం నియమితులయ్యారు. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి చేతుల మీదగా ఆచార్య సీతామాణిక్యం ఇటీవల ఆయని కార్యాలయంలో ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌తో పాటు పలువురు వర్సిటీ ఉన్నతాధికారులు ఆమెను అభినందించారు. అనంతరం న్యాయ కళాశాల ప్రిన్సిపల్‌గా ఆమె బాధ్యతలు స్వీకరించారు.

## ఏయూ దూరవిద్య కేంద్రం డైరెక్టర్‌గా
# ఆచార్య విజయ్ మోహన్



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం సంచాలకునిగా ఏయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం సీనియర్ ఆచార్యులు ఎన్.విజయ్ మోహన్ నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి నియామక ఉత్తర్వులను ఆయన స్వీకరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య విజయ్ మోహన్‌ని వర్సిటీ ఆచార్యులు, ఉద్యోగులు అభినందించారు.

ఏయూ లుక్స్






ఆధునీకరించిన పరిపాలన భవనం ఎదుట 99వ ఫౌండేషన్ డే పురస్కరించుకొని సీఆర్ రెడ్డికి నివాళి



ఇంజినీరింగ్ కళాశాలలో నిర్మించిన ఆల్గారిథం భవనం

# అభివృద్ధికి..గీటురాళ్లు

## ఏయూ అభివృద్ధిపై వీసీ ప్రసాదరెడ్డి చెరగని ముద్ర

గత ఐదేళ్ల పరిపాలనలో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఆంధ్ర విశ్వవిద్యాలయం సర్వముఖాభివృద్ధిపై చెరగని ముద్ర వేశారు. దశాబ్దాల చరిత్ర కలిగిన విశ్వవిద్యాలయాన్ని నేటి తరానికి అనుగుణంగా ఆధునికతతో కొత్త పుంతలు తొక్కించారు. కేవలం ఐదేళ్లలో అద్భుతమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ను అభివృద్ధి చేయడంతో పాటు వర్సిటీ కార్యకలాపాలకు ఆధునికతను జోడించి అన్నింటా అగ్రగామిగా నిలిపారు. ఏయూ అభివృద్ధిని కాంక్షించే ఆచార్యులను తన టీంగా ఏర్పాటు చేసుకుని వర్సిటీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారు. వర్సిటీకి చారిత్రాత్మకమైన నాక్ ర్యాంకింగ్ ను తెచ్చి పెట్టడంతో పాటు పేటెంట్ల సాధనలో అగ్రగామిగా నిలపడం, అంతర్జాతీయ విద్యార్థుల ప్రవేశాల్లో 1000 మార్కును దాటడం, 13 వేలకు పడిపోయిన దూర విద్యా ప్రవేశాలను 75 వేలకు పెంచడం, వర్సిటీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా క్యాంపస్ నియమాకాలు, ఆ-హబ్ ఆవిష్కరణలతో జాతీయ స్థాయి గుర్తింపు, అన్ని కళాశాలల పరిధిలో అచీవర్స్ డే ల నిర్వహించి వేలమంది విద్యార్థులకు వారి తల్లిదండ్రులు చేతుల మీదగా ఉద్యోగ నియామక పత్రాలు అందించడం, వర్సిటీ విద్యార్థులను పారిశ్రామిక అనుసంధానంలో భాగంగా 16 ఇండస్ట్రియల్ చైర్స్ ఏర్పాటు చేయడం., ఇలా ఎన్నో ఈ ఐదేళ్ల ఆయని పాలనకు గీటురాళ్లుగా నిలిచాయి. దీంతో పాటు అకడమిక్ ప్రోగ్రామ్‌లు, రీసెర్చ్ యాక్టివిటీస్‌లో చురుకైన పాత్ర పోషించి వీసీ ఆచార్య ప్రసాద్ రెడ్డి ఆంధ్ర విశ్వవిద్యాలయం అభివృద్ధిపై గత ఐదేళ్లలో తనదైన ముద్ర వేశారు.





ఫార్మా ఆవిష్కరణలకు నిర్మించిన ఎలిమెంట్ భవనం



స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్(సిబ్) భవనం



ఇంటర్నేషనల్ విద్యార్థులకు నిర్మించిన ఆరెంజ్ హాస్టల్



వర్సిటీ స్టార్టప్ సెంటర్ ఆ-హబ్



ఆధునీకరించిన వర్సిటీ ఈఈఈ భవనం



ఆధునీకరించిన ఆస్కిన్‌స్క్వేర్

# చెరగని అభివృద్ధికి..చిహ్నాలు


ఆధునీకరించిన వర్సిటీ గోపాలస్వామి యాంఫిథియేటర్



ఫార్మా పరిశోధనల కోసం నిర్మించిన ఎలిమెంట్ ల్యాబ్



విద్యార్థుల్లో స్ఫూర్తికి వర్సిటీలో ఏర్పాటు చేసిన డ్రీమ్ వాల్



ఆధునీకరించిన వర్సిటీ పరిపాలన భవనం డ్రోన్ చిత్రం


ఆధునీకరించిన యాంఫిథియేటర్ డ్రోన్ చిత్రం



ఆధునీకరించిన వర్సిటీ యోగ విలేజ్


వర్సిటీ స్వాధీనం చేసుకున్న రూ.కోట్లు విలువచేసే పోలమాంబ ఆలయం సమీపంలోని భూమి




వర్సిటీలో నిర్మించిన సిబ్ భవనం



ఫిషరీస్ టెక్నాలజీ ట్రైనింగ్ కొరకు ఆధునీకరించిన ఎంఎల్ఆర్ భవనం

# భవిష్యత్‌కు మార్గం చూపే.. కొత్తకోర్సులు

విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నత మార్గాలు చూపే ఎన్నో కొత్త కోర్సులను వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఈ ఐదేళ్లలో అందుబాటులోకి తెచ్చారు. భవిష్యత్ అవసరాలు, అవకాశాలకు అనుగుణంగా వీటిని రూపొందించారు. బీటెక్ కంప్యూటర్ ఇంజనీరింగ్ (సెల్ఫ్ సపోర్ట్), బీటెక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్, బీటెక్ ఐటి ( ఉమెన్ ఇంజనీరింగ్ ), బీబీఏ, ఎంబీఏ ఇంటర్నేషనల్ బిజినెస్ మేనేజ్మెంట్ ( ఐఐఎం విశాఖపట్నం తో ఎంవోయూ ద్వారా), బీఎస్సీ అండ్ ఎంఎస్సీ ఫుడ్ సైన్సెస్, బీబీఏ లాజిస్టిక్స్ వంటి కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో పాటు ప్రస్తుత మార్కెట్, సమాజ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు ఉన్న ఉద్యోగ అవకాశాలే లక్ష్యంగా ఎమ్మెస్సీ స్టాటస్టిక్స్, ఎంఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎమ్మెస్సీ బోటనీ, ఎమ్మెస్సీ ఫిషరీస్, ఎంసీఏ కోర్సుల్లో విద్యార్థులకు మరిన్ని సీట్లు కల్పిస్తూ అదనపు సెక్షన్లను అందుబాటులోకి తెచ్చారు. అంతేకాకుండా విద్యార్థుల్లో ప్రయోగాత్మక నైపుణ్యాన్ని పెంపొందించేందుకు జియో ఇంజనీరింగ్, ఆర్గానిక్ కెమిస్ట్రీ, మెరైన్ ఇంజనీరింగ్, మెట్రాలజీ, సైకాలజీ, ఫార్మసీ విభాగాలలో అధునాతన ప్రయోగశాలలను అందుబాటులోకి తెచ్చారు. ద డీజీ ఫ్యాక్ పేరిట స్కిల్ ట్రైనింగ్ సెంటర్, యోగ విలేజ్‌ల ద్వారా డిప్లమో కోర్సులు అందుబాటులోకి తెచ్చారు.సీఎస్‌సీ విభాగంలో 10 సెక్షన్ల ద్వారా 2640 బీటెక్ సెల్ఫ్ సపోర్టు సీట్లు అందుబాటులోకి తెచ్చారు.




# రికార్డు స్థాయి..ప్లేస్‌మెంట్స్

వర్సిటీలో ఉన్నత చదువును పూర్తి చేసే ప్రతి విద్యార్థి మంచి జాబ్ తోనో... జాబ్ క్రియేటర్ గానో.. క్యాంపస్ వదిలి వెళ్లాలనే ప్రభుత్వ ఆకాంక్షకు వీసీ ఆచార్య ప్రసాద్‌రెడ్డి కార్యరూపం ఇచ్చారు. ఇందుకు అనుగుణంగా ప్రతీ క్యాంపస్ కళాశాల పరిధిలో విద్యార్థుల కోసం ప్లేస్‌మెంట్ సెల్స్ అందుబాటులోకి తెచ్చారు. ఉన్నత చదువు కోసం వర్సిటీలో అడుగుపెట్టిన ప్రతి విద్యార్థిని ప్రయోజకుణ్ణి చేసే విధంగా 100 శాతం కృషి చేస్తూ అచీవర్స్ డే కాన్సెప్ట్‌ను అందుబాటులోకి తెచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రుల చేతుల మీదగానే వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసే వినూత్న కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగించారు. క్యాంపస్ కళాశాలల విద్యార్థుల సామర్థ్యానికి, అభిరుచికి అనుగుణంగా ఉద్యోగాల కల్పనకు బాటలు వేశారు. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చిన విద్యార్థులను ఆవిష్కరణలు దిశగా ప్రోత్సహించేందుకు ఆ-హబ్ స్టార్టప్ సెంటర్‌ను, మ్యూజిక్‌పై ఆసక్తి ఉన్న విద్యార్థుల కోసం సెయింట్ లూక్స్ మ్యూజిక్ సెంటర్ అందుబాటులోకి తెచ్చారు. విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా టీకాబ్స్-ఈ వంటి సెంటర్ల ద్వారా పరిశోధనల్లో ప్రోత్సహించారు. ఇంజినీరింగ్ కళాశాలలో రూ.84 లక్షల ఎన్యువల్ రికార్డు ప్యాకేజిని ఓ విద్యార్థి సాధించడం ఆయన ఉన్నత శిఖరాలు దిశగా విద్యార్థులను ప్రోత్సహించిన తీరుకు నిదర్శనం. కళాశాల, కోర్సులతో సంబంధం లేకుండా ఆర్ట్స్, సైన్స్, ఇంజినీరింగ్, లా, బీఈడీ ఎడ్యుకేషన్ ఇలా అన్నింటా విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకున్నారు. వర్సిటీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏయూ లా కళాశాల విద్యార్థులు సైతం ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా ఉద్యోగాలు సాధించి రికార్డులు నెలకొల్పారు.























ఆధునీకరించిన వర్సిటీ వీఎస్ కృష్ణ లైబ్రరీ

# రికార్డులతో.. వర్సిటీకి తిరుగులేని ఖ్యాతి

## శోధ్ గంగాలో వర్సిటీ లైబ్రరీకి 6వ ర్యాంకు

ఈ ఐదేళ్లలో ఆంధ్రవిశ్వవిద్యాలయం అనేక సరికొత్త రికార్డులను నమోదు చేసింది. నాక్ లో 3.74 సీజీపీఏతో ఏప్లస్ ప్లస్ గ్రేడు సాధించింది. 7 ఏళ్ల పాటు ఏయూ ఈ స్కోర్‌లో కొనసాగనుంది. దీంతో పాటు ఆ-హాబ్ ద్వారా 151 స్టార్టప్ కంపనీల నిర్వహణతో ఎంహెచ్ఆర్‌డీ ద్వారా ఫోర్త్‌స్టార్ ర్యాంకింగ్ సాధించింది. ఏయూ ఇన్నోవేషన్ కౌన్సిల్ ద్వారా ఆవిష్కరణలు, ఐపీ ఎక్సలెన్స్ అవార్డ్, ప్రఖ్యాత గ్రీన్ వర్సిటీ అవార్డులను సొంతం చేసుకుంది. దీంతో పాటు ఏయూ ఉమెన్ ఇంజినీరింగ్ కళాశాలకు ఏఐసీటీఈ అనుమతలు, ఏయూ న్యాయ కళాశాలకు బీసీఐ అనుమతులు సాధించింది. వర్సిటీలోని వీఎస్ కృష్ణ సెంట్రల్ లైబ్రరీ ప్రాచీన తాళపత్రగ్రంథాలను డిజిటలీకరించి అప్పటి గవర్నర్ చేతుల మీదగా వెబ్ పోర్టల్ ద్వారా అందుబాటులోకి తెచ్చి ఈ ఘనత సాధించిన తొలి వర్సిటీగా ఖ్యాతికెక్కింది. శోధ్ గంగా పోర్టల్ ద్వారా థీసెస్ పరిజ్ఞానాన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తేవడం ద్వారా జాతీయ స్థాయిలో 6వ ర్యాంకు సాధించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఐదేళ్లలో వర్సిటీ 150కి పైగా పేటెంట్స్‌ను నమోదు చేసి రికార్డు సృష్టించింది. ప్రఖ్యాతి గ్రీన్ వర్సిటీ అవార్డ్ వంటి ఎన్నో అవార్డులను, బెస్ట్ వెల్యూ వర్సిటీల కెటగిరిలో అంతర్జాతీయంగా 301వ స్థానాన్ని కైవసం చేసుకొని ఈ ఐదేళ్లలో ఎంతో తిరుగులేని ఖ్యాతిని సొంతం చేసుకుంది. దీంతో పాటు ప్రఖ్యాతి దక్షిణ భారత విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సులర్స్ సమావేశం, దక్షిణ భారత విశ్వవిద్యాలయాల సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్ సమర్థవంతంగా నిర్వహించి ప్రసంశలు అందుకుంది.

# అన్నింటా.. డిజిటల్ హంగులు

ప్రస్తుత ఆధునిక యుగానికి అనుగుణంగా 98 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఆంధ్రవిశ్వవిద్యాలయానికి డిజిటల్ హంగులు అద్దారు. ఐదేళ్లలో అసాధరణ విజనరీతో వర్సిటీకి వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి కార్పోరేట్ లుక్ తీసుకొచ్చారు. వందేళ్ల క్రితం నిర్మించిన చారిత్రాత్మక వర్సిటీ సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ భవనాన్ని ఒక్కసారిగా కార్పోరేట్ లుక్‌లోకి మార్చి వర్సిటీ వర్గాలను సంభ్రమాశ్చర్యాలకు గురిచేశారు. అన్ని విభాగాల్లో ఈ- క్లాస్‌రూమ్స్, ప్రొజక్టర్స్ అందుబాటులోకి తెచ్చారు. ఏయూ వీఎస్ కృష్ణ సెంట్రల్ లైబ్రరీలోని తాళపత్ర గ్రంథాలను పూర్తిస్థాయిలో డిజిటలీకరించారు. దశాబ్దాల చరిత్ర ఉన్న ఏయూలోని డాక్టర్ గోపాలస్వామి ఆరుబయలు రంగస్థలాన్ని అత్యధునికంగా తీర్చిదిద్ది డాక్టర్ గోపాలస్వామి యాంఫిథియేటర్‌గా మార్చారు. భవిష్యత్ ఆధునిక అవసరాలకు అనుగుణంగా ఆల్గారిథం పేరిట 25 స్మార్ట్ క్లాస్‌రూమ్స్, 500 క్యాపాసిటీ ఆన్‌లైన్ టెస్టింగ్ సెంటర్‌తో కూడిన డిజిటల్ జోన్‌ను అందుబాటులోకి తెచ్చారు. విద్యార్థుల మానసిక స్థితిని తెలుసుకోవడంతో పాటు ఒత్తిడిని దూరం చేసే విధంగా కాగ్నిటీవ్ థెరపీ వైద్య సేవలు. వర్సిటీ కోర్సులపై ఆన్‌లైన్ ప్రచారాన్ని కొత్తపుంతలు తొక్కించారు. రూ.1.5 కోట్లుతో బయో-హార్బర్ పేరిట మెడికల్ జెనటిక్స్ ల్యాబ్‌ను అందుబాటులోబకి తెచ్చారు. రూ.27 కోట్లు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సహకారంతో నాస్కామ్ సెంటర్‌ను అందుబాటులోకి తెచ్చారు. రూ.5 కోట్లుతో ఏపీ ప్రభుత్వం సహకారంతో ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌ను అందుబాటులోకి తెచ్చారు. లోకోడ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్, డిజీప్యాక్ వంటి సంస్థల ద్వారా వర్సిటీ విద్యార్థుల్లో ఐటీ టెక్నాలజీ, నైపుణ్యం పెరుగుదలకు శిక్షణలు అందిస్తున్నారు. తారా మండల్ స్పేస్ ప్రోగ్రామ్‌లతో విద్యార్థులను ఆవిష్కరణల ద్వారా ప్రోత్సహిస్తున్నారు. దీంతో పాటు వర్సిటీలో రిమోట్, మాన్యువల్‌గా పనిచేసే రోబోట్ ఆవిష్కరణలు జరుగుతున్నాయి. ఈ ఐదేళ్లలో ఏయూని డిజిటల్ టెక్నాలజీతో ముందుకు నడిపించారు.












# దూరవిద్యకు.. పూర్వవైభవం



గత ఐదేళ్ల సంస్కరణలతో ఆంధ్ర విద్యాలయం దూరవిద్య కేంద్రానికి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చారు. గతంలో డిస్టెన్స్ ఎడ్యుకేషన్ లో రారాజుగా వెలుగొందిన దూర విద్యా కేంద్రంలో కొన్నేళ్లుగా అడ్మిషన్స్ గణనీయంగా పడిపోయాయి. ఒక దశలో 13 వేల కనిష్ట స్థాయికి ప్రవేశాలు దిగజారాయి. ఈ దశలో వర్సిటీ పగ్గాలు చేపట్టిన ఆచార్య ప్రసాద్ రెడ్డి వర్సిటీ దూరవిద్యా కేంద్రానికి పూర్వ వైభవం తేవాలనే సంకల్పంతో ముందుకు సాగారు. వర్సిటీ ప్రవేశాలపై ఆన్లైన్ ప్రచారాన్ని కొత్త పుంతలు తొక్కించారు. దూరవిద్య ద్వారా వర్సిటీ అందిస్తున్న కోర్సులు, విధి విధానాలు, ఫీజ్ స్ట్రక్చర్ ఇలా అన్నింటా ఆన్లైన్ ప్రచారం నిర్వహించచదంతో పాటు షెడ్యూల్ కనుగుణంగా పరీక్షలు నిర్వహించచడం, ఫలితాలు వెల్లడించడం వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి అడ్మిషన్లు భారీగా పెంచేందుకు బాటలు వేశారు. దీంతో 15 వేలు గా ఉన్న ఏయూ దూర విద్యా కేంద్రం ప్రవేశాలు ఐదేళ్లలోనే 80 వేలుకు చేరుకున్నాయి. ప్రవేశాలు లక్ష మార్కును చేరుకునే దిశగా ప్రణాళికతో వీసీ ప్రసాద్ రెడ్డి ముందుకు సాగారు. ఇంజనీరింగ్ ప్రవేశాలను సైతం 1520 నుంచి 3920 కి పెంచి తన మార్కు చూపించారు.









# ఆహ్లాదంగా... ఆకర్షణీయంగా..



విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని ఈ ఐదేళ్లలో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఆహ్లాదంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. వర్సిటీ పరిపాలన భవనంతో పాటు ఎగ్జామినేషన్స్, వివిధ సెక్షన్ల పరిధిలో ఆధునిక సౌకర్యాలు కల్పించారు. టాయిలెట్స్‌ను పూర్తిస్థాయిలో ఆధునీకరించారు. విద్యార్థులకు క్యాంపస్‌లో కార్పోరేట్ సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా వసతిగృహాల్లో సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చారు. విద్యార్థినుల కోసం అన్ని కళాశాలల పరిధిలో వెయిటింగ్ హాల్స్ ఏర్పాటు చేశారు. వసతిగృహాల్లో టాయిలెట్స్ ఆధునీకరణ వాటర్ సౌకర్యంతో పాటు ఆయా వసతిగృహాల ఎదుట విద్యార్థులు సేదతీరేందుకు బెంచీలను ఏర్పాటు చేయించారు. వర్సిటీ పరిపాలన భవనం, దూరవిద్యా కార్యాలయం, ఎగ్జామినేషన్స్ భవనంతో పాటు అనేక వసతిగృహాల్లో ఈ బెంచీలను అందుబాటులోకి తెచ్చారు. దీంతో పాటు వసతిగృహాల మెస్‌లను, వాస్‌రూమ్‌లను పూర్తిస్థాయిలో ఆధునీకరించారు. వర్సిటీలో పెద్ద ఎత్తున రోడ్లను ఆధునీకరించారు. పాడైన రోడ్లు స్థానంలో కొత్త రోడ్లు నిర్మించారు. దీంతో పాటు వర్సిటీ వాతావరణాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దే విధంగా క్యాంటీన్లను కార్పోరేట్ లుక్‌తో అందుబాటులోకి తెచ్చారు. వర్సిటీలోని అన్ని కళాశాలల పరిధిలో కంటైనర్ స్ట్రక్చర్‌తో కూడిన ఈ క్యాంటీన్లను విద్యార్థులకు సేవలు అందిస్తున్నాయి.










# వర్సిటీలో తొలిసారి.. ఇంటర్నేషల్ కార్నర్స్

ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ఇంటర్నేషనల్ కార్నర్స్‌ను వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి తొలిసారి పరిచయం చేశారు. అమెరికన్ ఎంబసీతో సంప్రదింపుల ద్వారా ప్రతిష్టాత్మక ఆమెరికన్ కార్నర్‌ను విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయించారు. ఈ అమెరికన్ కార్నర్ ద్వారా విద్యార్థులను వివిధ అంతర్జాతీయ వేదికలను ఆన్‌లైన్ ద్వారా పరిచయం చేస్తూ వారు సబ్జెక్ట్ నాలెడ్జి పెంచుకునేందుకు, ఇతర దేశాల నిపుణులు, విద్యావేత్తలతో సంభాషణలు చేసేందుకు వేదిక కల్పించారు. తద్వారా ఏయూ విద్యార్థులు అంతర్జాతీయ సమాజంతో అనుసంధానం కావడానికి, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అవకాశాలు వినియోగించుకోవడానికి మార్గం చూపారు. అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షించడంతో పాటు వరల్డ్‌క్లాస్ ఎడ్యుకేషన్ దిశగా అడుగులు వేశారు. దీంతో పాటు వర్సిటీలో వెస్టన్ ఆస్ట్రేలియన్ కార్నర్ సైతం అందుబాటులోకి తెచ్చారు. యూనివర్సిటీ ఆఫ్ వెస్టన్ ఆస్ట్రేలియా ప్రో చాన్సలర్ జెన్నిఫర్ హెూవెల్ స్వయంగా ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఏయూలో 58 దేశాలకు చెందిన వెయ్యిమందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసించే దిశగా ప్రణాళికలు రూపొందించి సక్సస్ అయ్యారు.










# 16 ఇండస్ట్రియల్ ఛైర్స్

ఏయూ విద్యార్థుల్లో నైపుణ్యం పెంపే ప్రధాన లక్ష్యంతో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ ఐదేళ్లలో పెద్ద ఎత్తున ఇండస్ట్రీయల్ ఛైర్స్ అందుబాటులోకి తెచ్చింది. ఇందులో భాగంగా దిగ్గజ పారిశ్రామిక సంస్థల ద్వారా ఏయూలో ఇండస్ట్రియల్ ఛైర్స్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా వర్సిటీలో 16 పారిశ్రమిక సంస్థలు ఏయూలో ఇండస్ట్రీయల్ ఛైర్స్ ఏర్పాటు చేశాయి. కేవలం 3 ఏళ్లలోనే వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఈ ఛైర్స్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఇందులో భాగంగా ఐఓసిఎల్ సంస్థ ద్వారా 3 ఛైర్స్ , ఆర్ఐఎన్ఎల్ 2 ఛైర్స్, జీఎంఆర్ సంస్థ 1, కుమార్ రాజా సంస్థ 1, సింబయోసిస్ టెక్ సంస్థ 1, ఎంఏపీ వెన్యూస్ సంస్థ 1, లీ ఫార్మా సంస్థ 1, పల్స్ సంస్థ 1, లియోఫోర్స్ ఐఎన్‌సీ(యుఎస్ఎ) సంస్థ 1, యునిటీ ఐఎన్‌సీ (యుఎస్ఎ) సంస్థ 1, ఐపీఆర్ (గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) 1 చొప్పున ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఛైర్ ప్రొఫెసర్లను నెలకొల్పాయి. ఈ ఛైర్ ప్రొఫెసర్ల ద్వారా ఆయా సంస్థలు ఏయూలో ఒక ప్రత్యేక ఛైర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, దాని మానిటరింగ్ కోసం ఒక ఉన్నతోద్యోగిని నియమించడం జరిగింది. ఈ దిశగా ఇప్పటికే 16 సంస్థలు వాటి మానిటరింగ్ కోసం ఛైర్ కార్యాలయాలను ఏర్పాటు చేయగా ఐపీఆర్, జీఎంఆర్ వంటి సంస్థలు ఇప్పటికే ఉన్నతోద్యోగి నియామకం కూడా పూర్తి చేశాయి. వీటి ద్వారా ఆయా ఇండస్ట్రీలకు ఏయూ విద్యార్థులు వెళ్లడం, ప్రయోగాత్మక విజ్ఞానాన్ని, ఆయా కంపనీలకు అవరమైన నైపుణ్యాన్ని అందిపుచుకోవడం జరుగుతుంది.











# అధునాతనంగా.. వసతి గృహాలు









దశాబ్దాలుగా ఆధునీకరణకు నోచుకొని వర్సిటీ వసతిగృహాలు ఈ ఐదేళ్లలో కొత్త రూపును సంతరించుకున్నాయి. చారిత్రాత్మక నాగార్జున వసతి గృహానికి మెరుగులు దిద్దారు. ఈ హాస్టల్‌లో 208 గదులతో పాటు 12 చోట్ల టాయిలెట్స్ ఆధునీకరించారు. అయితే దశాబ్ధాలుగా ఆధునీకరణకు నోచుకొని ఈ వసతిగృహాన్ని పూర్తిస్థాయిలో రూ. లక్షలతో అభివృద్ధి చేశారు. దీంతో పాటు గతంలో ఎడ్యుకేషన్ విభాగంగా సేవలందించిన విద్యా భవన్‌ను పూర్తిస్థాయిలో విద్యార్థినుల వసతి గృహంగా మార్చారు. రూ.లక్షల వ్యయంతో ఈ భవనాన్ని ఆధునీకరించి అన్ని సౌకర్యాలు కల్పించి విద్యాతరంగణి విహార్‌గా నామకరణం చేసి అందుబాటులోకి తెచ్చారు. రూ.కోట్లు భారీ వ్యయంతో ప్రతిష్టాత్మక శాతవాహన వసతి గృహాన్ని పూర్తిస్థాయిలో ఆధునీకరించారు. 200కు పైగా గదులు ఉన్న ఈ వసతి గృహం 500 మందికి పైగా వర్సిటీ విద్యార్థులు వసతి కల్పిస్తోంది. సీబీఐ కూడలి విద్యా హాస్టల్ సమీపంలో రూ.కోట్లుతో మేటా నూతన వసతి గృహాన్ని నిర్మించారు. మూడు ఫ్లోర్లుగా 92 రూమ్స్, 2 కామన్ హాల్స్‌తో ఈ వసతి గృహాన్ని అధునాతనంగా తీర్చిదిద్దారు. దీంతో పాటు ఇంటర్నేషల్ విద్యార్థుల కోసం ఆరెంజ్ పేరుతో అధునాతన సౌకర్యాలతో ప్రత్యేక వసతిగృహాన్ని, పూర్వ విద్యార్థుల సహకారంతో ఇంజినీరింగ్ క్యాంపస్‌లో డాక్టర్ విశేశ్వరయ్య వసతిగృహాన్ని అందుబాటులోకి తెచ్చారు. దీంతో పాటు ఇంటర్నేషనల్ విద్యార్థుల వసతిగృహాలను సైతం పూర్తిస్థాయి ఆధునీకరించేందుకు వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి చర్యలు తీసుకున్నారు.





# డిఫెన్స్ కోర్సుల్లో.. సరికొత్త అధ్యాయం..



భారత త్రివిధ దళాలు, ఆంధ్రవిశ్వవిద్యాలయం మధ్య బంధాన్ని వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి కొత్తపుంతలు తొక్కించారు. 38 మంది ఎయిర్‌ఫోర్స్, నావి, ఆర్మీకి చెందిన ఉన్నతాధికారులు ఏయూలో పీహెచ్‌డీ ప్రవేశం పొందడమే ఇందకు నిదర్శనం. భారత సాయుధ బలగాల విద్యా, పరిశోధన పురోగతికి రక్షణ మంత్రిత్వ శాఖ, ఆంధ్రా యూనివర్సిటీ మధ్య 2016, 25 ఆగస్టున బీజం పడింది. తద్వారా ఏయూ డిఫెన్స్ జాయింట్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ప్రోగ్రామ్‌కు ప్రారంభమైంది.



ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ బీరేందర్ సింగ్ ధనోవా వర్సిటీ సందర్శించడంతో పాటు ఈ విద్యా ఒప్పందానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకున్నారు. సాంకేతిక విద్య ఒప్పందాలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించారు. త్రివిధ దళాల సైనికుల విద్యున్నతకి విశేషమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఆంధ్ర యూనివర్సిటీ డిఫెన్స్ స్టడీ సెంటర్‌ను పూర్తిస్థాయిలో ముందుకు నడిపించారు. దీనిలో భాగంగా డిఫెన్స్ స్టడీస్ సెంటర్, అకడమిక్ మరియు రీసెర్చ్ సహకారాల కోసం ఇండియన్ ఎయిర్‌ఫోర్స్, ఇండియన్ నేవీ, ఇండియన్ కోస్ట్ గార్డ్, రీసెటిల్‌మెంట్ డైరెక్టర్ జనరల్, కేంద్రీయ సైనిక్ బోర్డు, రాజ్య సైనిక్ బోర్డులు, ఎన్ఐడీఎం సంస్థలతో దాదాపు 30 అవగాహన ఒప్పందాలు చేసుకుంది. దాదాపు 2000 మంది యూనిఫాం సిబ్బంది కి "ఫైర్ అండ్ ఇండస్ట్రియల్ సేఫ్టీ ఇంజినీరింగ్, సైబర్ సెక్యూరిటీ, మెరైన్‌పై అనేక విద్యా కార్యక్రమాలను నిర్వహించారు. ఇంజనీరింగ్, మెరైన్ ఎలక్ట్రికల్స్ మరియు నావిగేషన్ సిస్టమ్స్, యోగా ఇన్‌స్ట్రక్టర్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ మొదలైన కోర్సుల్లో ప్రస్తుత మాజీ సైనికులు విద్యార్థులుగా ఉన్నారు. దాదాపు 3000 మంది మాజీ సైనికులు హెచ్ఆర్ఎంలో బిఏ డిగ్రీ మరియు హెచ్ఆర్ఎంలో పీజీ డిప్లొమా పూర్తి చేశారు. డిప్లమో ఇన్ సైబర్ సెక్యూరిటీ, డిప్లమో ఇన్ మెరైన్ ఎలక్ట్రికల్, నావిగేషన్ సిస్టమ్స్, డిప్లమో ఇన్ మెరైన్ ఇంజనీరింగ్, డిప్లమో ఇన్ నావల్ ఆర్కిటెక్చర్, డిప్లమో ఇన్ యోగా ట్రైనర్ , డిప్లమో ఇన్ ఫైర్ అండ్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ, డిప్లొమా ఇన్ సేఫ్టీ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కోర్సులను భారత సాయుధ బలగాలకు అందిస్తున్న ఏకైక వర్సిటీగా ఏయూని తీర్చిదిద్దారు. దీంతో పాటు అగ్నివీర్ ఎంపికలు, శిక్షణలకు సంబంధించే ప్రాజెక్టులో భారత ఆర్మీ ఏయూ సహకారానికి ఎంఓయూ కోరడం ఏయూ, త్రివిద దళాల బందానికి నిదర్శనంగా నిలిచింది.

# చరిత్ర సృష్టించిన.. ఆ -హబ్



వర్సిటీలో నిర్మించిన ప్రతిష్టాత్మక ఆ-హబ్ సెంటర్

విద్యార్థులను ఆవిష్కరణలు దిశగా ప్రోత్సహించే లక్ష్యంతో ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానం ఎదురుగా ఆ-హబ్ స్టార్టప్ సెంటర్‌ను వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అందుబాటులోకి తెచ్చారు. ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెల్ పేరిట అధునాతన ఆ హబ్ ను నిర్మించారు. ఒక్కో ఫ్లోర్‌ను ఒక్కో డిజైన్‌తో సృజనాత్మకతతో 5 ఫ్లోర్లగా ఈ భవన నిర్మాణం జరిగింది. అయితే ప్రారంభించిన మూడేళ్ల వ్యవధిలోనే ఆ-హబ్ జాతీయ స్థాయిలో సరికొత్త రికార్డులను సృష్టించింది. ఎంహెచ్‌ఆర్‌డీ ర్యాంకింగ్‌లో ఫోర్త్ స్టార్ ర్యాంకింగ్‌ను సాధించింది. ప్రస్తుతం ఆ-హబ్ ద్వారా 151 స్టార్టప్ కంపనీలు వాటి కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. ఇందులో పదుల సంఖ్యలో సంస్థలు ఆర్థిక వనరుల ఆర్జించే స్థాయికి చేరుకున్నాయి. ప్రస్తుతం 1200 మంది విద్యార్థులు సరికొత్త ఆవిష్కరణలు దిశగా ఇక్కడ నిరంతరం శ్రమిస్తున్నారు. ఔత్సాహికులైన విద్యార్థులను ఆవిష్కరణలు దిశగా ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఆ హబ్ ద్వారా ప్రోత్సహిస్తోంది. వినూత్న ఐడియాతో వచ్చే విద్యార్థులకు దాన్ని అభివృద్ధి చేయడంలో సలహాలు, ఆర్థిక ప్రోత్సాహం అందిస్తూ ఆవిష్కరణలు దిశగా నడిపిస్తుంది. ఏయూ నాక్ గ్రేడింగ్‌లో ఏ ప్లస్ ప్లస్ ర్యాంకు సాధించడంతో విదేశాల్లో సైతం కార్యకలాపాలు నిర్వహించే అనుమతులను సొంతం చేసుకుంది. వర్సిటీలోని ఏ సెంటర్ అయినా నేరుగా విదేశీ సంస్థలు, వర్సిటీలు, ప్రభుత్వాలతో ఒప్పందాలు చేసుకోవచ్చు. దీన్ని అందిపుచ్చుకున్న ఏయూ ఆ హబ్ స్టార్టప్ సెంటర్ మారిషస్ ప్రభుత్వంతో కీలక ఒప్పందం చేసుకుంది. ఆవిష్కరణలు దిశగా అక్కడ విద్యార్థులకు ప్రోత్సాహం, అవగాహన పెంచేందుకు ట్రైనింగ్ సెంటర్‌కు ప్రాతినిధ్యం వహిస్తోంది. 2025 నాటికి 2 లక్షల స్క్వైర్‌ఫీట్స్ విస్తీర్ణంతో ఇక్కడి కార్యకలాపాలు పెంచే దిశగా ఆ-హబ్ ను విస్తరించాలని వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారు. హబ్ ద్వారా జరుగుతున్న ఆవిష్కరణల్లో భాగంగా 100 పెటెంట్స్‌కు దరఖాస్తు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక్షంగా ఆ హబ్ వెయ్యి మందికి ఉపాధి కల్పిస్తోందని ఆయన వెల్లడించారు.







# డ్రోన్ టెక్నాలజీకి చిరునామా..

ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని డ్రోన్ టెక్నాలజీకి హబ్‌గా తీర్చిదిద్దారు. ఈ సెంటర్ ద్వారా విద్యార్థులు బ్లూటూత్ సాంకేతికతతో పనిచేసే డ్రోన్ల ఆవిష్కరిస్తున్నారు. నావికాదళ నావిగేషన్ సిస్టంకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా సేవలు అందించేందుకు బ్లూటూత్ సిగ్నల్ తో కూడిన డ్రోన్ తయారీకి ఆవిష్కరణలు జరుగుతున్నాయి. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి రానున్న రోజుల్లో డ్రోన్ టెక్నాలజీ ఆవశ్యకతను గుర్తించి అందుకు అనుగుణంగా విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ సెంటర్‌ను అందుబాటులోకి తెచ్చారు. రిమోట్, మాన్యువల్ గా పనిచేసే రోబోట్ ఆవిష్కరణలు ఇక్కడ జరుగుతున్నాయి. డ్రోన్ టెక్ విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందిస్తు, ఆవిష్కరణలు దిశగా ప్రోత్సహిస్తున్నారు. దీంతో పాటు డ్రోన్ సెంటర్‌కు అనుగుణంగా మూడు హెలీప్యాడ్లను అభివృద్ధి చేశారు. వీటిని ప్రభుత్వ, ప్రైవేట్ అవసరాలకు, నగరానికి వచ్చే ప్రముఖుల అవసరాలకు వినియోగించుకునే విధంగా తీర్చిదిద్దారు.





# 98 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా..

98 సం వత్సరాల వర్సిటీ చరిత్రలో ఫార్మసీ కళాశాల విద్యార్థినులకు తొలిసారిగా ప్రత్యేక హాస్టల్‌ను అందుబాటులోకి తెచ్చారు. వర్సిటీ పూర్వవిద్యార్థి అందించిన ఆర్థికసాయంతో పార్మశీ కళాశాల సమీపంలోనే ఈ వసతిగృహాన్ని నిర్మించారు. గతంలో పస్ట్ ఫ్లోర్ నిర్మాణం కలిగివున్న ఈ ఓ భవనాన్ని రూ. 1.90 కోట్లుతో మరో రెండు ఫ్లోర్‌ల నిర్మించి 30 రూమ్స్‌తో కూడిన వసతిగృహన్ని పార్మశీ విద్యార్థినులకు అందుబాటులోకి తెచ్చారు. ఎస్‌ఏఎల్-పీజీ ఫర్ ఉమెన్ పేరిట విద్యార్థినులకు మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన హాస్టల్ నిర్మించారు. దీంతో పాటు ప్రయోగశాలలు, మౌలిక వసతులను కల్పించారు. వర్సిటీ విద్యార్థులకు వసతి కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ నూతనంగా ఆరెంజ్, మెటా-హెచ్ హాస్టళ్లు నిర్మించడంతో పాటు విద్య ప్రగతి విహార్, విద్య తరంగిణి విహార్ హాస్టళ్లను నూతనంగా ఆధునీకరించి విద్యార్థినులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఏయూ ఇంజీనరింగ్ కళాశాల ఆలుమ్ని సహకారంతో మోక్షగుండం విశ్వేస్వరయ్య హాస్టల్ సముదాయాన్ని అందుబాటులోకి తెచ్చారు. దాదాపు రూ 7.5 కోట్ల వ్యయంతో ఐదు అంతస్థుల్లో ఈ హాస్టల్ భవనం నిర్మాణం జరుగుతొంది. తొలి దశలో 3.75 కోట్లు వ్యయంతో మూడు అంతస్థుల నిర్మాణం పూర్తిచేశారు. మహారాణిపేటలోని వసతిగృహాలను సముదాయాన్ని పూర్తిస్థాయిలో ఆధునీకరించారు.





















# రికార్డ్ స్థాయి..
# దాతల సహకారం

**ఈ ఐదేళ్లలో ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సారథ్యంలో..**
**పెద్ద ఎత్తున సీఎస్ఆర్, దాతల, పరిశ్రమల సహకారాన్ని అందిపుచ్చుకుంది. వాటిలో కొన్ని వివరాలు ఇలా..**

సుమారు రూ.15 కోట్లతో అవంతి ఫౌండేష్ మెరైన్ స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు
- సుమారు రూ.4.5 కోట్లతో SAL-PG కంపెనీ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో హాస్టల్ నిర్మాణం
- ఎస్‌సీపీఐ భారత ప్రభుత్వం, ఇంజినీరింగ్ కళాశాలలో రూ.59 కోట్లతో ప్రపంచ స్థాయి ఇంక్యుబేషన్ హబ్‌ను నెలకొల్పడానికి మూడు దశల్లో పెట్టుబడులకు ఎంఓయూ అనుమతులు
- సుమారు రూ.5 కోట్లు వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల పూర్వవిద్యార్థుల సహకారంతో డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యా హాస్టల్ నిర్మాణం
- ఏయూ ఈఈఈ మొదటి అంతస్తు నిర్మాణం కోసం మెగా గ్రూప్ సుమారు రూ.2.5 కోట్లు
- బయో-ఆర్బర్ జెనెటిక్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి RINL రూ.1 కోటి
- పూర్వవిద్యార్థి దేవపురాణం (USA) ద్వారా ల్యాబ్‌లు, పార్మశీ హాస్టల్ నామకరణం, సామగ్రి, సెమినార్ హాల్స్ పునరుద్ధరణలకు సుమారు రూ.3 కోట్లు
- హెచ్‌పీసీఎల్ ద్వారా ల్యాబ్‌లు, సెమినార్ హాల్స్ ఆధునీకరణ రూ.50 లక్షలు, థిన్ క్లయింట్ కంప్యూటర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటుకు మరో రూ.50 లక్షల సాయానికి అంగీకారం
- లోకోడ్ ప్లాట్‌ఫారమ్ డిజి-ఎఫ్‌ఎసి పూర్వ విద్యార్థులు నడుపుతున్న యుఎస్ కంపెనీ ద్వారా రూ.1 కోటి సహకారం, ఉచిత సాఫ్ట్‌వేర్ లైసెన్స్
- ఐఓసీఎల్, జీఎంఆర్ వంటి 16 ప్రైవేట్ కంపెనీల ఇండస్ట్రీయల్ చైర్స్ ఏయూలో ఏర్పాటు
- సంధ్య ఆక్వా ద్వారా ఏయూ స్టార్టప్ హబ్‌కు సుమారు రూ.1 కోటి సీఎస్ఆర్ నిధులతో నాల్గవ అంతస్తునందు మౌళిక వసతులు
- పలువురు దాతల సహకారంతో అనేక రోడ్ల నిర్మాణం, మూడు హెలిప్యాడ్‌లు నిర్మాణం
- వైజాగ్ పోర్ట్ ట్రస్ట్ సీఎస్ఆర్ నిధులు ద్వారా బాలికల వసతిగృహానికి 500 బెడ్స్ విరాళం
- ఎన్నారై పూర్వ విద్యార్థుల సహకారంతో ఇంజినీరింగ్ బాలికల హాస్టలకు 300 బెడ్స్ విరాళం
- జీఎంఆర్ గ్రూప్ ద్వారా 2019 - 2023 మధ్య వర్సిటీ పూర్వ విద్యార్థుల సమావేశాలు, కార్యకలాపాల కోసం సుమారు రూ.75 లక్షలు నిధులు
- నెక్కంటి సీఫుడ్స్, కోరమాండల్ పెయింట్స్, వరల్డ్ వైడ్ డైమండ్స్, ఐఐఎం వైజాగ్, శ్రావణ్ షిప్పింగ్, లీఫార్మా, హెూబెల్ బెలోస్‌ల నుంచి వర్సిటీ అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు సమీకరణ
- లవ్ అండ్ కేర్, మారుతీ గ్రూప్‌ల సహకారంతో వర్సిటీ మైదానాల సర్వముఖాభివృద్ధికి బాటలు
- రూ.5 కోట్లుతో వర్సిటీలో ఏపీ ఫుడ్ సొసైటీ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు
- రూ.2 కోట్లుతో భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఇంజినీరింగ్ కళాశాలలో "సీ4ఐ4" ల్యాబ్‌ను ఏర్పాటుకు అనుమతులు మంజూరు
- మిలాన్ సంస్థ వర్సిటీ ఆసుపత్రి ఎమర్జన్సీ వినియోగానికి రూ.25 లక్షలతో అంబులెన్స్
- ఏయూలో సంచరించేందుకు ఆదిత్య ఎంజీ కళాశాల టెక్కలి బ్యాటరీ వాహనం అందజేత
- మహాబోధి సొసైటీ బెంగళూరు ఇంటర్నేషనల్ బౌద్ధ ధ్యాన కేంద్రం ఏర్పాటుకు సుమారు రూ.3 కోట్లు సీఎస్ఆర్ పెట్టుబడులు



## మన అలుమ్ని పలుకు..

# సంసారం ఒక సాగరం....

## గీతామృతం ఉద్బోధిస్తున్న ఒక జీవిత సత్యం

ప్రతీ చిన్న విషయం కూడా 'పర్ఫెక్టు' వుండాలని భావించడం కూడా పొరపాటే. పనుల నిర్వహణలో అలసత్వం పనికిరాదు. చెయ్యగలిగిన మేరకు శ్రద్ద తీసుకోవాల్సిందే. అలాగని అతికూడా అంత మంచిది కాదు. కొంతమంది ఏ పనిని సీరియస్‌గా తీసుకోరు. అన్ని విషయాల్లో అజాగ్రత్తగా వహిస్తూ, కొంప మునిగే ప్రమాదం ఏర్పడుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు కదలరు మెదలరు. ఇదో రకమైన వింతైన ధోరణి. దీని వల్ల తనకీ, కుటుంబానికీ కూడా మేలు జరుగదు, చివరికి నిరుపయోగమైన మనిషిగా మిగులుతాడు.... ప్రతీ దానికీ సీరియస్ గా తీసుకుని చిన్న పొరపాటు జరగకూడదు, అనే మొండి వైఖరితో వ్యవహరించడం కూడా తప్పే.ఏ పని జరగాలన్నా ఒక్కడివల్లా సాధ్యం కాదు.ఎందరి సహకారమో అవసరం. అలాంటి సందర్భాల్లో మనలా, అందరూ కూడా 'పర్ఫెక్టు' వుండాలంటే జరిగే పని కాదు.ఆ పని మనకి ముఖ్యం కావచ్చు, ఎదుటివారికి కాకపోవచ్చు. అందువల్ల వారి పంథాలో వారు చేసుకు పోవచ్చు. ఈ సమయంలో మనం చాదస్తంకు పోకుండా, వారి పంథాను మనకు అనుగుణంగా మార్చుకోవాలి గానీ, అలా కాకుండా, ప్రతి వారు మన పద్ధతినే పాటించాలని అభిప్రాయ పడడం అహంకారమే అవుతుంది. 'పర్ఫెక్ట్' గా పనిచెయ్యాలన్న దృక్పథం గొప్పదే కానీ, అది మితిమీరి ఛాందసంగా మారకూడదు. ప్రతీ విషయం లోనూ కూడా పట్టువిడుపు అనే రాజీ తత్వం అనుసరించకపోతే సమయం వృధా అయి, జరగవలసిన కార్యక్రమం లో అసలుకే ఎసరు వచ్చే పరిస్థితి దాపురిస్తుంది. పనిలో శ్రద్ద మరియు సమగ్రతా ప్రయత్నం మంచిదే కానీ,అదొక పిచ్చిగా పరిణమించకూడదు.

**- పోలిన రామకృష్ణ భగవాన్,**
**ఏయూ అలుమ్ని(1983), రాజమండ్రి.**

## ఏయూ ఎం.ఏ పరీక్షల
# ఫలితాల విడుదల

**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలోని ఎం.ఏ. సంస్కృతం, ఇంగ్లీష్, తెలుగు, హిందీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదల చేశారు. ఈ మేరకు ఆయా ఫలితాలను ఏయూ వెబ్సైట్లో పొందుపరిచినట్లు పరీక్షల కేంద్రం అధికారులు ఇటీవల ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ నెలలో నిర్వహించిన ఈ పరీక్షల ఫలితాలను విడుదల చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచామన్నారు. వర్సిటీ వెబ్‌సైట్ నుంచి విద్యార్థులు ఆయా ఫలితాల వివరాలను తెలుసుకోవచ్చున్నారు. ఎమైనా సందేహాలు ఉంటే ఏయూ పరీక్షల కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

### ఎమ్మెస్సీ ఫలితాలు..

ఏయూ పరిధిలో ఎమ్మెస్సీ మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ కోస్టల్ ఆక్వాకల్చర్, మెరైన్ బయోటెక్నాలజీ, మెరైన్ బయాలజీ అండ్ ఫిషరీస్, మెరైన్ బయోటెక్నాలజీ,అవాలజీ, బయో కెమిస్ట్రీ కోర్సుల నాల్గోవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. మే నెలలో జరిగిన ఈ రెగ్యులర్, సప్లిమెంటరీ కోర్సుల ఫలితాలను విడుదల చేసి ఆంధ్ర విశ్వవిద్యాలయం వెబ్సైట్లో పొందుపరిచినట్లు పరీక్షల కేంద్రం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఏయూ విద్యావిభాగానికి
# ఏసీ బహూకరణ

**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్య విభాగానికి నగరానికి చెందిన డాక్టర్ డి.వి.గణపతి రాజు ఏసీ ని బహూకరించారు. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి సమక్షంలో ఈ ఏసీ కొనుగోలుకు సంబంధించిన పత్రాలను విద్య విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజుకు ఆయన అందజేశారు. ఏయూ పూర్వ విద్యార్థిగా విభాగానికి తన సహకారంగా అందించాలనే ఆకాంక్షతో విభాగానికి ఏసీ బహూకరించినట్లు ఈ సందర్భంగా డాక్టర్ డి.వి.గణపతిరాజు తెలిపారు. భవిష్యత్తులో సైతం వర్సిటీ అన్నిరకాల సహకారాన్ని అందిస్తానన్నారు. ఈ సందర్భంగా డీవీ గణపతిరాజును వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అభినందించారు.



## సైన్స్ కళాశాల
# వసతి గృహాలకు మరమత్తులు



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల వసతిగృహాల్లో పెద్ద ఎత్తున మరమత్తులు నిర్వహించారు. విద్యార్థుల తరగతిగదులు ప్రారంభం కానున్న నేపథ్యంలో వసతిగృహాల్లో మరమత్తులు నిర్వహించారు. ఆయా పనులను చీప్ వార్డెన్ రమేష్‌బాబు ఇటీవల పరిశీలించారు. ఫ్లోరింగ్, సీలింగ్ మరమత్తులు జరుగుతున్న విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు.



# స్టాటస్టిక్స్ విభాగానికి పుస్తకాలు బహూకరణ



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం స్టాటస్టిక్స్ విభాగానికి పుస్తకాలు, జర్నల్స్‌ను మాజీ ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాసరావు బహూకరించారు. ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి సమక్షంలో ఇటీవల స్టాటస్టిక్స్ విభాగంలో ఈ కార్యక్రమం జరిగింది. గతంలో వర్సిటీ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా సేవలు అందించిన ఆచార్య కె.శ్రీనివాసరావు స్టాటస్టిక్స్ విభాగం ద్వారా వర్సిటీకి 40 ఏళ్లు సుధీర్ఘ సేవలు అందించారు. వివిధ హెూదాల్లో వర్సిటీ ప్రగతికి కృషి చేశారు. తన పరిశోధనలకు సంబంధించిన పుస్తకాలు, జర్నల్స్ ఆల్బమ్స్ పాటు ప్రముఖ వ్యాసాలతో కూడిన పుస్తకాలు విభాగ లైబ్రరీ ద్వారా విద్యార్థులకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో బహూకరించారు. ఈ సందర్భంగా వీసీ ఆయన సేవలను ప్రశంసించడంతో పాటు 1300 పుస్తకాలు విభాగ లైబ్రరీకి అందించడంపై అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎంవీఆర్ రాజు, స్టాటస్టిక్స్ విభాగాధిపతి ఆచార్య మునిస్వామితో పాటు విభాగ ఆచార్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా ఎడ్‌సెట్, పీజీసెట్

# ఫలితాలు విడుదల చేసిన ఏయూ

**ఎడ్‌సెట్‌లో 98.05 శాతం మంది ఉత్తీర్ణత • పీజీసెట్ ప్రవేశాలకు 18,467 మందికి అర్హత**



**ఏయూ న్యూస్, జూన్ :** రాష్ట్ర వ్యాప్తంగా బీఈడీ కోర్సులో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీఎడ్‌సెట్–2024 ఫలితాలను కన్వీనర్ ప్రొ. టి.వెంకటకృష్ణ విశాఖలోని ఎడ్‌సెట్ కార్యాలయంలో ఇటీవల విడుదల చేశారు. ఉన్నత విద్యా మండలి వెబ్సైట్ లో ఫలితాలు అందుబాటులో ఉంచారు. ఈ ఏడాది ఎడ్‌సెట్‌కు 10,805 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా 9,365 మంది పరీక్షకు హాజరయ్యారు. 98.05 శాతం ఉత్తీర్ణతతో 9,183 మంది అర్హత సాధించారు. పరీక్షకు హాజరైన వారిలో 80 శాతం మంది యువతులే కాగా, 20 శాతం మంది మాత్రమే పురుష అభ్యర్థులు ఉన్నారు. మొదటి 10 ర్యాంకులు సాధించిన వారిలో ఎనిమిది మంది అమ్మాయిలే. మెథడాలజీ వారీగా ఫలితాలను పరిశీలిస్తే ఫిజికల్ సైన్స్‌లో అత్యధికంగా 99.59 శాతం, గణితంలో 99.46, ఇంగ్లీషులో 98.56, సోషల్ స్టడీస్లో 97.04, బయ లాజికల్ సైన్స్లో 96.86 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు కన్వీనర్ వెంకటకృష్ణ తెలిపారు. అదే విధంగా జిల్లాల వారీగా ఉత్తీర్ణత పరిశీలిస్తే 99.62 శాతంతో తూర్పుగోదావరి జిల్లా ప్రధమ స్థానంలో నిలవగా, ఏలూరు జిల్లా 99.56 శాతంతో రెండో స్థానంలోనూ, గుంటూరు జిల్లా 99.12 శాతంతో మూడో స్థానంలో నిలిచిందన్నారు. ఈ నెల 8న రాష్ట్ర వ్యాప్తంగా 28 జిల్లాల పరిధిలో 52 పరీక్ష కేంద్రాల్లో ఆన్లైన్ విధానంలో పరీక్ష నిర్వహించారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో ఎడ్‌సెట్ – 2024 కోర్ కమిటీ సభ్యులు ఆచార్య పాల్ డగ్లస్, ఆచార్య లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



**ఏయూ న్యూస్, జూన్ :** పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వ హించే పోస్ట్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్–2024(ఏపీపీజీసెట్) ఫలితాలు ఇటీవల ఆంధ్రవిశ్వవిద్యాలయం విడుదల చేసింది. ఏపీజీసెట్ కన్వీనర్ ఆచార్య జి.శశిభూషన్‌రావు కోర్ కమిటీ సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఈ ఏడాది ప్రవేశ పరీక్షకు 29,908 మంది హాజరయ్యారు. దీంతో ఫలితాలలో 61.75 శాతం ఉత్తీర్ణతతో 18,467 మంది అర్హత సాధించారు. ఇందులో 6.736 మంది పురుషులు, 11.731 మంది మహిళా అభ్యర్థులు అర్హత సాధించినట్లు కన్వీనర్ శశిభూషణరావు తెలిపారు. ఏయూ పరిధిలో 13,108 మంది. ఎస్వీయూ పరిధిలో 4,950. ఓయూ పరిధిలో 158 మంది అర్హత సాధించగా.. నాన్లోకల్ కేటగిరీలో 251 మంది అర్హత సాధించినట్లు వెల్లడించారు. త్వరలోనే ప్రవేశాల పక్రియ ప్రారంభమవుతుందన్నారు.

# ఆచార్య రామకృష్ణకు బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డు

**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్ర యూనివర్సిటీ, గణిత శాస్త్ర విభాగ ఆచార్యుడు కెప్టెన్ రామకృష్ణకు తమిళనాడు రాష్ట్రంలో గల కోయంబత్తూర్ నాలెడ్జ్ రీసెర్చ్ అకాడమీ హయ్యర్ ఎడ్యుకేషన్ ఎక్స్లెన్సీ అవార్డు–2024 క్రింద బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డును అందజేసింది. ఈ అవార్డు టీచింగ్ , పరిశోధనలో ఆయన కనబరిచిన ప్రతిభ ఆధారంగా ఇవ్వడం జరిగింది. ఈ అవార్డును ఏయూ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ఆచార్య ఎంవిఆర్ రాజు చేతుల మీదుగా ఆచార్య రామకృష్ణ శనివారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆచార్య రామకృష్ణ మాట్లాడుతూ ఇటువంటి అవార్డులు బాధ్యతలు పెంచుతాయన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. గణిత శాస్త్ర విభాగ అధిపతి ఆచార్య పి.అనురాధ కామేశ్వరి, బి ఓ ఎస్ చైర్మన్ ఆచార్య పిడిఎన్ శ్రీనివాస్, ఆచార్య జి నానాజీరావు, ఆచార్య ఎస్.రవికుమార్, ఆచార్య సిహెచ్ శ్రీనివాస్ పలువురు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఆచార్య రామకృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు.




# విద్యార్థుల ఆనందోత్సాహం



**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని జి.మాడుగుల డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇటీవల సందర్శించారు. వర్సిటీలో గతకొన్నేళ్లు అందుబాటులోకి తెచ్చిన సౌకర్యాలు వీక్షించి ఆనందం వ్యక్తం చేశారు. ఏయూ పరిపాలనా విభాగం, గోపాలస్వామి థియేటర్, జువాలజీ ల్యాబ్, ఫిజిక్స్ ల్యాబ్‌తో పాటు ఇంజనీరింగ్, ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలోని పల విభాగాలను విద్యార్థులు సందర్శించినట్లు జి.మాడుగుల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సివిఎస్ఎస్ శాస్త్రి తెలిపారు. ఏయూ పూర్వ విద్యార్థిగా ఆయన ఫిజిక్స్‌లో పరిశోధన చేసినట్లు తెలిపారు. తక్కువ కాలంలో ఎంతో అద్భుతంగా వర్సిటిని తీర్చిదిద్దిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డికి ఆయన అభినందనలు తెలిపారు. వందేళ్ల ఉత్సావానికి చేరువవుతున్న నేపథ్యంలో వర్సిటీ అందం విద్యార్థులతో పాటు అధ్యాపకులను ఆకర్షిస్తోందన్నారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి.పైడిరాజు, బి.నారాయణ, ఎస్కె సులేమాన్ పాల్గొన్నారు.

## ఈ వారం డాక్టరేట్లు

# శ్రీనివాసురెడ్డికి డాక్టరేట్




**ఏయూ న్యూస్, జూన్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి పాల శ్రీనివాస రెడ్డికి డాక్టరేట్ లభించింది. ఏయూ మెరైన్ ఇంజినీరింగ్ విభాగంలో 'ఇన్వేస్టగేషన్స్ ఆన్ డైరెక్ట్ ఇంజిక్షన్ డీజిల్ ఇంజిన్ ఫ్లూయిడ్ విత్ మెటాలిక్ అక్సైడ్ నానోపార్టికల్స్ డిస్‌పెర్స్డ్ మోవా బయోడీజిల్ యాన్ ఎక్స్‌పెరిమెంటల్ అండ్ థియోరెటికల్ అప్రోచ్' అనే అంశంపై చేసిన పరిశోధనలకుగాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో శ్రీనివాసరెడ్డి ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య వి.వి.ఎస్. ప్రసాద్ పర్యవేక్షణలో శ్రీనివాస రెడ్డి పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు శ్రీనివాస రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

Chief Patron Prof. P.V.G.D.Prasad Reddy, Chief Editor & Publisher Prof. M.James Stephen,
Editorial Team  Prof. G.Girija sankar, Dr. Ch.Satyanarayana, Mr. P.Ravindrababu, Mr.V.V.S.V.Narasimham,
Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone: 0891-284422